GOVT DEGREE COLLEGE PATANCHERU SANGAREDDY- DT
COLLEGE ACTIVITES REGISTER -2018-19

| S .No | ACTIVITY NAME | CONDUCTED ON DATE |
|---|---|---|
| 1 | Admission Campaigning | 16-05-2018 |
| 2 | Yoga Day | 21-06-2018 |
| 3 | Prapancha Janaba Dinovastam | 11-07-2018 |
| 4 | Dr.A.P.J. Abdul Kalam Vardhanthi | 27-07-2018 |
| 5 | Swacha Pakvada – I Part | 02-08-2018 |
| 6 | Swacha Pakvada – II Part | 13-08-2018 |
| 7 | Swacha Pakwada – III Part | 14-08-2018 |
| 8 | Kerala Varadha Bhadithula Kosam Viralala Sekarana | 31-08-2018 |
| 9 | Dr Sarvepalli Radhakrishnan Jayanthi | 06-09-2018 |
| 10 | Anti Ragging Pai Avagahana | 29-09-2018 |
| 11 | Sardar Vallabhbhai Patel Jayanthi | 31-10-2018 |
| 12 | Avineethi Rahitha Pai Avagahana | 05-11-2018 |
| 13 | Yuvatarangam –Programmes | 04-01-2019 |
| 14 | Yuvatarangam –Programmes | 17-01-2019 |
| 15 | National Voters Day | 25-01-2019 |
| 16 | Career Guidance Pai Avagahana | 05-02-2019 |
| 17 | OU Audit Cell Director Visit In Our College | 08-02-2019 |
| 18 | Pm Kvy Pai Avagahana | 15-02-2019 |
| 19 | Drugs Nirmulana | 18-02-2019 |
| 20 | Job Mela | 26-03-2019 |
| 21 | Career Guidance- | 27-03-2019 |
| 22 | Job Mela- | 10-06-2019 |
| 23 | Yoga Day | 21-06-2019 |
| 24 | Cheudu Vyasanalaku Pai Avagahana | 26-06-2019 |
| 25 | Traffic Rules Pai Avagahana | 12-07-2019 |
| 26 | Dasarathi Jayanthi | 22-07-2019 |

3. ADMISSION CAMPAIGNING 16-05-2018.

## ప్రభుత్వ కళాశాలలోనే పిల్లలను చేర్పించండి

### గ్రామాలలో అధ్యాపకుల పర్యటన



ప్రచారం నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు

పటాన్‌చెరుటౌన్ : ప్రైవేటుకు దీటుగా రాణిస్తున్న ప్రభుత్వ కళాశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని కోరుతూ, పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళశాల అ ధ్యాపకులు గ్రామాలలో పర్యటించారు. బుధవారం పటాన్‌చెరు, జిన్నారం మండలాల పరిధిలోని అనేక గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పటాన్‌చెరులోని అబ్దుల్‌కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను పెంచుతామని అన్నారు. తమ కళాశాలలో అందుబాటులో ఉన్న కో ర్సుల వివరాలు, సౌకర్యాలను తెలుపుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. కార్యక్రమంలో కళశాల ఉపన్యాసకులు, సిబ్బంది తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Thu, 17 May 2018
epaper.ntnews.com/c/28734777

4. YOGA DAY -21-06-2018.

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: యోగాతో



పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో..

పటాన్‌చెరు అర్బన్: యోగాను ప్రతి ఒక్కరూ చేయాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

EENADU : 22-06-2018

5. PRAPANCHA JANABA DINOVASTAM - 11-07-2018.

## ప్రపంచ జనాభా దినోత్సవం



విద్యార్థులకు వివరిస్తున్న అధ్యాపకులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు జనాభా పెరుగుదల,పరిణామాలు అంశం పై అవగాహన కల్పించారు. పిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న జనాభా వలన ప్రపంచ దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Thu, 12 July 2018 epaper.sakshi.com/c/3028912

6. DR.A.P.J. ABDUL KALAM VARDHANTHI 27-07-2018.

## అబ్దుల్ కలాం చూపిన బాటలో నడుద్దాం



అబ్దుల్‌కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్ : మాజీ రాష్ట్రపతి డాక్టర్.ఏపీజే అబ్దుల్ కలాం చూపిన బాటలో నడుద్దామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అబ్దుల్ కలాం మూడో వర్ధంతిని సందర్భంగా గురువారం పటాన్‌చెరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ప్రథమ పౌరుడిగా ఉన్నప్పటికీ అతిసాధారణ జీవితాన్ని గడిపిన అబ్దుల్ కలాం, ప్రతి ఒక్కరికి ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఎంపీపీ శ్రీశైలంయాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, టీఆర్ఎస్ పట్టణ విభాగం అధ్యక్షుడు బాయికాడి విజయ్‌కుమార్, షకీల్, చందూ, అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డి Sat, 28 July 2018 epaper.ntnews.com/c/30688477

7. SWACHA PAKVADA – I - 02-08-2018.

# పక్షం రోజులు స్వచ్ఛపక్వాడ



స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్)లో భాగంగా ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు పక్షం రోజుల పాటు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ అంశంపై ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ స్థాయిలో సమన్వయకర్త వీరేందర్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీనివాసరావు, రాజిరెడ్డి, శైలజ, హరీశ్‌కుమార్, లచ్చయ్య పాల్గొన్నారు.

8. SWACHA PAKVADA – II - 13-08-2018.

# విగ్రహాలను శుభ్రం చేసిన విద్యార్థులు



పటాన్‌చెరు టౌన్: స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం(ఎన్ ఎస్ఎస్) విద్యార్థినీ విద్యార్థులు సోమవారం పట్టణంలోని మహాత్మగాంధీ ,అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Tue, 14 August 2018 epaper.sakshi.com/c/3125244

9. SWACHA PAKWADA –III - 14-08-2018.

## పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ

పటాన్‌చెరు టౌన్ : పరిశుభ్రతకు పౌర సమాజం పెద్దపీట వేయాలని పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గళం ఎత్తారు. 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పటాన్‌చెరు బస్టాండు పరిసరాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిశుభ్రత గురించి కరపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, బస్ స్టేషన్ మేనేజర్ దయాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి

Wed, 15 August 2018
epaper.ntnews.com/c/31252535

10. KERALA VARADHA BHADITHULA KOSAM VIRALALA SEKARANA-31-008-2018.

## కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

పటాన్‌చెరు టౌన్: కేరళ వరద బాధితుల సహాయార్థం కోసం శుక్రవారం పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. పట్టణంలోని బస్‌స్టాండ్ ప్రాంగణంలో, వ్యాపారవేతల వద్ద విరాళాలను సేకరించారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్,సిబ్బంది శివనాయక్,నవీన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY

Sat, 01 September 2018
epaper.sakshi.com/c/317817

11. DR SARVEPALLI RADHAKRISHNAN JAYANTHI 06-09-2018.

# డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, స్వయం పరిపాలన దినోత్సవం



పటాన్‌చెరు మేజర్‌న్యూస్: డా॥ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి పురస్కరించుకుని పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ, స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. "స్వయం పరిపాలన దినోత్సవం"లో భాగంగా విద్యార్థులు అధ్యాపకులుగా మారి విద్యార్థులకు పాఠాలను బోధించారు.



వీరిని ఉద్దేశించి ప్రధానాచార్యులు డా॥వి. రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులలో దాగిన అధ్యాపక లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడం విద్యలో భాగమని అన్నారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులను గౌరవసూచకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. వీరేందర్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య Fri, 07 September 2018
epaper.suryaa.com/c/31950633

12. ANTI RAGGING PAI AVAGAHANA 29-09-2018.

# యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన

టాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ ళాశాల విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవ ాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ రాజేశ్వర్‌రావు, టాన్‌చెరు సీఐ నరేష్ విచ్చేశారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇందు ోసం ప్రత్యేకంగా ఒక కమిటినీ ఏర్పాటు చేశా మని తెలిపారు. డీఎస్పీ రాజేశ్వర్ రావు మాట్లా డుతూ కళాశాలలో విద్యార్థులు స్నేహభావంతో ుండాలని అన్నారు. విద్యార్థినులకు రక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

కల్పించేందుకు షీ టీమ్స్, పోలీసులు ఉన్నార న్నారు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యా



పాల్గొన్న విద్యార్థులు

ర్థులు ఎప్పుడు మానసిక ధైర్యం కోల్పోవద్దని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 30 September 2018
epaper.sakshi.com/c/32675404

13. SARDAR VALLABHBHAI PATEL JAYANTHI -31-10-2018.

## 'పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి'



**పటాన్‌చెరు టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..నేటి విద్యార్థులకు సర్దార్ పటేల్ లాంటి దృఢచిత్తం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు అల్లం రెడ్డి,శ్రీనివాస్,శైలజ,విజయ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Thu, 01 November 2018
epaper.sakshi.com/c/33618461

14. AVINEETHI RAHITHA PAI AVAGAHANA – 05-11-2018.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్**

**పటాన్‌చెరు టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సోమవారం ఇక్రిశాట్ సమీపంలోని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవినీతి రహిత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు అవినీతి రహిత నవ భారత నిర్మాణం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలు పొందిన వారికి ఎస్‌బీఐ మేనేజర్ బహుమతులు అందజేశారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్,అధ్యాపకులుఅల్లంరెడ్డి,రాజిరెడ్డి,రవీందర్ ఉన్నారు.

15. YUVATARANGAM –PROGRAMMES-04-01-2019.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతరంగం 2018 క్రీడలు



**పటాన్‌చేరు మేజర్ న్యూస్:**

యువతరంగం 2018లో భాగంగా పటాన్‌చేరులో కళాశాల స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడలు , సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక వికాసానికి క్రీడలు సాహిత్య సాంస్కృతిక అంశాలలో పాల్గొనాలని సూచించారు. కళాశాల స్థాయి విజేతలు క్లస్టర్ స్థాయికి, క్లస్టర్ స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్ , సాహిత్యసాంస్కృతిక కార్యక్రమాల ఇంఛార్జ్ కోఆర్డినేటర్ , టి.శ్రీనివాసరావు, క్రీడల కోఆర్డినేటర్ , ఎస్.జానారెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

Sat, 05 January 2019
epaper.suryaa.com/c/35559338

16. YUVATARANGAM –PROGRAMMES-17-01-2019.

# సాహిత్యం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించాలి

-పటాన్‌చెరు డిఎస్పీ రాజేశ్వర్‌రావు




విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పీ రాజేశ్వర్‌రావు

**పటాన్‌చెరు, జనవరి 17, ప్రభాతవార్త:**

సాహిత్యం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించాలని పటాన్‌చెరు డిఎస్పీ రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. కళాశాల విద్య తెలంగాణ కమీషనర్ ఆదేశాల మేరకు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లస్టర్‌స్థాయి సాహిత్య పోటీలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 15 కళాశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పీ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ సాహిత్యం పట్ల తమకున్న అభిరుచిని విద్యార్థులకు వివరించారు. సాహిత్యం యొక్క గొప్పదనం, మాధుర్యాన్ని ఏకరువు పెట్టారు. కవితలు, కథలు, వ్యాసరచన, వక్తృత్వం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, వారిలోని సృజనాత్మకతకు పదును పెట్టేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థినికి ఆయన తన వ్యక్తిగతంగా వెయ్యి రూపాయల నగదును బహుమతిగా అందజేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు సాహిత్యం పట్ల ఉన్న అభిరుచిని కొనియాడారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈపోటీలు దోహదపడ్తాయన్నారు. యువతరంగం క్లస్టర్‌స్థాయి కోఆర్డినేటర్ ప్రసన్న, ప్రమీల, అశోక్‌మోరే, సమన్వయకర్త డాక్టర్ టి.శ్రీనివాస్‌రావు, సీనియర్ అధ్యాపకులు అల్లంరెడ్డి, యోగితాబాయి, శ్రీనివాస్, నజీరుద్దీన్, రాధిక, భాస్కర్, రాజిరెడ్డి, వీరేందర్, జానారెడ్డి, రవీందర్, లచ్చమ్మ, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Fri, 18 January 2019
epaper.vaartha.com/c/35892968

17. NATIONAL VOTERS DAY-25-01-2019.

**పటాన్‌చెరు**

శనివారం 26 జనవరి 2019



పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ

పటాన్‌చెరు అర్బన్: నీతి, నిజాయతీ గల నాయకుడుని ఎన్నుకోవడంలో ఓటరే రారాజని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శైలజ అన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్ర వారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వ హించి ఓటరు ప్రాధాన్యతను తెలియజేశారు. ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు యోగిబాబు మాట్లా డుతూ నగదు, మద్యానికి లొంగిపోకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచిం చారు. అర్థశాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెల్లో ఓటింగ్ శాతం 85 ఉంటే, అక్షరాస్యులు ఎక్కువగా ఉండే పట్ట ణాల్లో కేవలం 50 శాతం మాత్రమే ఉంటోం దని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. ఉపన్యా సకులు అల్లంరెడ్డి, రాజిరెడ్డి, రాధిక, రవీం దర్, స్మృతి, జ్యోతి, లచ్చయ్య పాల్గొన్నారు.

18. CAREER GUIDANCE PAI AVAGAHANA- 05-02-2019.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్‌పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అవయ ఫౌండేషన్ సభ్యులు ప్రకాశ్ విద్యార్థు లకు స్కిల్స్ డెవలప్‌మెంట్, సాఫ్ట్ స్కిల్స్‌పై డెమో క్లాస్ నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రధానమంత్రి ప్రవేశ పెట్టిన కౌశల్ యోజనలో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, శైల జ,అల్లంరెడ్డి, హరీశ్‌కుమార్,లచ్చయ్య తదిత రులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Wed, 06 February 2019
https://epaper.sakshi.com/c/3

19. OU AUDIT CELL DIRECTOR VISIT IN OUR COLLEGE-08-02-2019.

# ఓయూ ఆడిట్ సెల్ డైరెక్టర్ కళాశాల సందర్శన

పటాన్‌చెరు టౌన్:

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేసిన కృషి అభినంద నీయమని ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్‌ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వేణు గోపాల్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలోనితరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్ గదులు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల భవనాన్ని నిర్మించి వసతుల కల్పనకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేసిన కృషి అభినంద నీయం అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి,అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్ తదితరులతో మాట్లాడుతున్న డైరెక్టర్ వేణుగోపాల్‌రావు

సాక్షి Sat, 09 February 2019
https://epaper.sakshi.com/c/36561958

20. PM KVY PAI AVAGAHANA- 15-02-2019.

# పీఎంకేవీవై పై విద్యార్థులకు అవగాహన

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎన్ఎస్‌డిసీ ఆధ్వర్యంలో పీఎంకెవీవై(ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నైపుణ్య శిక్షణా పథకాల్లో చేరి ఉపాధి అవకాశాలను పొందాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 16 February 2019
https://epaper.sakshi.com/c/36

21. DRUGS NIRMULANA-18-02-2019.

## 'యోగా, ధ్యానాలతో వ్యసనాలకు దూరం'




**విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్**

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు, మాదక ద్రవ్యాల వ్యసనాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లా డుతూ యోగ, ధ్యానం సాధనాల ద్వార వ్యస నాలను నియంత్రించ వచ్చని విద్యార్థులకు సూచించారు. యువత వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, దినేష్, వేణు గోపాల్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Tue, 19 February 2019
https://epaper.sakshi.com/c/3687

22. JOB MELA- 26-03-2019.

## 29న జాబ్‌మేళా

పటాన్‌చెరు టౌన్: టీఎస్‌కేసీ, సీసీఈటీఎస్ కమ్యూనికేషన్ ఆదేశాల మేరకు 10+2 లో ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 29న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బేగం పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ 650 పోస్టులకు ఎంపిక జరు గుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈ ఇంట ర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Wed, 27 March 2019
https://epaper.sakshi.com/c/3

23. CAREER GUIDANCE-27-03-2019.

## కెరియర్ గైడెన్స్

### ఫీల్డ్ ఆఫ్ కెమిస్ట్రీపై అవగాహన

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట్‌కు చెందిన విశ్రాంత ప్రధానాచార్యులు వెంకటేశ్వరరావు విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఫీల్డ్ ఆఫ్ కెమిస్ట్రీపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్.వెంకటేశ్వరరావు జనరల్ కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

సాక్షి Thu, 28 March 2019
https://epaper.sakshi.com/c/

24. JOB MELA-10-06-2019.

## రేపు పటాన్‌చెరులో జాబ్ మేళా

సంగారెడ్డి చౌరస్తా: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం 10 గంటల నుంచి పటాన్‌చెరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులు 18–30 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు. పటాన్‌చెరులోని కంపెనీలలో పని చేసేందుకు నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో జిల్లాలోని నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. వేతనం నెలకు రూ. 11వేలతో పాటు బోనస్ ఉంటుందని ఆమె వివరించారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Tue, 11 June 2019
https://epaper.ntnews.com/c/40266621

25. YOGA DAY-21-06-2019.

ఈనాడు
epaper.eenadu.net

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రధానాచార్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్నిస్తుందన్నారు. భవిష్యనిధి కార్యాలయం

Date : 22/06/2019 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : Page 04

26. CHEUDU VYASANALAKU PAI AVAGAHANA-26-06-2019.

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**



**విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్**

పటాన్‌చెరు టౌన్: విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు మాదకద్రవ్య వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాల గూర్చి అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీరేందర్, శైలజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 27 June 2019 https://epaper.sakshi.com/c/

27. TRAFFIC RULES PAI AVAGAHANA-12-07-2019.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన




మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ వేణు కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పటాన్‌చెరు టౌన్: ట్రాఫిక్ నిబంధనలుపై పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం ట్రాఫిక్ సీఐ వేణుకుమార్ అవగాహన కల్పించారు.ట్రాఫిక్ పోలీసుల విధులు, వాహనాలు నడిపే సమయంలో పాటించాల్సిన నిబంధనలు వంటి వాటిపై విద్యార్థులకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనం నడిపితే కలిగే ప్రయోజనాలు, హెల్మెట్ పెట్టకపోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.దీంతో పాటు వాహనాలను రాంగ్ రూట్‌లో నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీరేందర్,అధ్యాపకుల బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 13 July 2019
https://epaper.sakshi.com/c/41341898

28. DASARATHI JAYANTHI- 22-07-2019.

## ఘనంగా దాశరథి జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం దాశరథి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి తెలుగు ఉపన్యాసకులు శంకరం హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంతి తెలుగు ఉపన్యాసకులు శంకరం,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కవిత్వపు అగ్నిధారలు కురిపించిన కవి దాశరథి కృష్ణమాచార్యులు అని గుర్తు చేశారు.ప్రధాన వక్త,కవి,విమర్శకులు,తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాశేశ్వరం శంకర్ దాశరథి కవిత్వం గురించి,ఆయన జీవితం గురించి,ఆయన త్యాగ పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్,లచ్చయ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాక్షి Tue, 23 July 2019
https://epaper.sakshi.com/c